ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం, ఏప్రిల్ 27, 2026 పేజీలు: 6




-భర్తను కొడవలితో నరికి హత్య చేసిన భార్య

-కామారెడ్డి పట్టణంలో సంచలనం

-గోసంగి కాలనీలో విషాద ఘటన



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు గోసంగి కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో భార్య తన భర్తను కొడవలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది.

స్థానికుల వివరాల ప్రకారం, గోసంగి కాలనీకి చెందిన కోదండం శివాజీపై అతని భార్య కోదండం లక్ష్మి కొడవలితో మెడపై దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్రాంతమంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. కుటుంబ కలహాలే హత్యకు దారితీశాయా? లేక మరే ఇతర కారణాలున్నాయా? అనే దానిపై విచారణ కొనసాగుతోంది.

ఈ సంఘటనతో గోసంగి కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు

## భర్తను కొడవలితో నరికి హత్య చేసిన భార్య

కామారెడ్డి పట్టణంలో సంచలనం

గోసంగి కాలనీలో విషాద ఘటన



## నేటి నుంచి స్వీయ జనగణన

**-కొత్త ఓటర్లతో జాబితా -ప్రాదేశిక నియోజకవర్గాల మ్యాపింగ్**

హైదరాబాద్ ఏ ఏప్రిల్ 25: జనగణనలో భాగంగా పౌరులు తమ వివరాలను స్వయంగా నమోదు (స్వీయ గణన) చేసుకొనే ప్రక్రియను రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. ఈ అవకాశం వచ్చే నెల 10వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో స్వీయ జనగణనకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం భారతి మాట్లాడు తూ.. స్వీయ గణనలో తెలంగాణ పౌరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సందేహాలుంటే 1855 నెంబరుకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని



## ప్రాదేశిక ఎన్నికలకు కసరత్తు

పరిషత్ ఎన్నికలకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల్లో 2025 జూలై 10వ తేదీ తర్వాత నమోదైన ఓటర్లతో కొత్త జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ప్రాదేశిక నియోజకవర్గాల సరిహద్దులు, ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులు చేపట్టారు.

మండలానికి ఒక ప్రాదేశిక నియోజకవర్గం, ఆయా మండలాల్లోని గ్రామీణ ఓటర్ల సంఖ్య ఆధారంగా మండల ప్రాదేశిక నియోజకవర్గాల విభజన మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. చిన్న పంచాయతీలు రెండు నుంచి మూడింటిని కలిపి ఒక మండల ప్రాదేశిక నియోజకవర్గం కానుండగా, పెద్దపంచాయతీల్లో గ్రామానికి ఒకటి, లేదా అంతకంటే ఎక్కువగా ఎంపీటీసీ స్థానాల మ్యాపింగ్ చేయనున్నారు. జిల్లాలో మండల ప్రాదేశిక నియోజకవర్గాల మ్యాపింగ్ చేసి, ప్రభుత్వ నిర్ణయం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలకు అధికారులు సంసిద్ధం చేస్తున్నారు.

జిల్లా, మండల ప్రాదేశిక ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలో భాగంగా అధికార యంత్రాంగం కొత్త ఓటర్లను గుర్తించి, జాబితాలను సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, మునిసిపల్ ఎన్నికలు ముగిసినందున ఇక గ్రామీణ ఓటర్లతో సంబంధం ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. రిజర్వేషన్ల వివాదం కారణంగా నోటిఫికేషన్ జారీ తర్వాత వాయిదా పడిన ఎన్నికలను తిరిగి మళ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. కేంద్రం నుంచి స్థానిక ప్రభుత్వాలకు రావల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు పాలకవర్గాల ఎన్నికలు చట్టప్రకారం తప్పనిసరి కావడంతో ప్రభుత్వం జడ్పీ, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించడం అనివార్యంగా మారింది. అయితే ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్), జనగణన-2027లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాతనే జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు అధికారిక కార్యక్రమాల గడువు ముగిసిన తర్వాత జూన్ చివరి వారం లేదా, జూలై మొదటి వారంలోనే ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర

## భర్తను కొడవలితో నరికి హత్య చేసిన భార్య

కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు గోసంగి కాలనీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో భార్య తన భర్తను కొడవలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది.
స్థానికుల వివరాల ప్రకారం, గోసంగి కాలనీకి చెందిన కోదండం శివాజీపై అతని భార్య కోదండం లక్ష్మి కొడవలితో మెడపై దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్రాంతమంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. కుటుంబ కలహాలే హత్యకు దారితీశాయా? లేక మరే ఇతర కారణాలున్నాయా? అనే దానిపై విచారణ కొనసాగుతోంది.
ఈ సంఘటనతో గోసంగి కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు




## నేటి నుంచి స్వీయ జనగణన

సూచించారు. 15 నుంచి 20 నిమిషాల్లో ఆన్‌లైన్‌లో స్వీయ జనగణన పూర్తి చేయవచ్చని తెలిపారు. 33 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.
మే 11 నుంచి హెచ్ఎల్‌వో
జనగణన మొదటి విడతలో భాగంగా కాలనీలు, బస్తీలు, వార్డు/గ్రామం, మండలం వారీగా హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ఎల్‌బీ)ల మ్యా పింగ్ పూర్తయ్యిందని భారతి హోళికేరి చెప్పారు. మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు నిర్వహించే హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ఎల్‌వో)లో భాగంగా బ్లాకులవారీగా ఇళ్లకు నెంబర్లు కేటాయిస్తామన్నారు. ఇందు లో భాగంగా కుటుంబ యజమాని, ఇంటిలోని సదుపాయాలతోపాటు మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించి సమాచారం సేకరిస్తామని తెలిపారు. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత వివరాల సేకరణ ఉంటుందని వివరించారు. స్థానికులతోపాటు విదేశీయులు, ఇతర రాష్ట్రాలు, జిల్లాల వారు కూడా ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జనగణనలో పాల్గొనాలని సూచించారు. జనగణన డాటా.. సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాదని, పౌరుల వ్యక్తిగత వివరాలు అత్యంత గోప్యంగా ఉంటాయని భారతి చెప్పారు. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు నెంబర్లు, ఇతర డాక్యుమెంట్లను ఎన్యుమరేటర్లు అడగరని చెప్పారు. సమాచారం ఇవ్వకుంటే చట్ట ప్రకారం జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు.

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 25..**
బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్దలతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సమిష్టిగా హనుమాన్ చాలీసా చదువుతూ, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సమయానికి చల్లగా కురవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.
ఈ పవిత్ర కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, చక్రవర్తి, ఎన్‌సీపీ శ్రీనివాస్, తదితరులు భక్తితో పాల్గొన్నారు.
వారి నాయకత్వంలో విద్యార్థులు, స్థానిక భక్తులు కలిసి భక్తి గీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మధురంగా మార్చారు.
భక్తులంతా "శ్రీ ఆంజనేయ స్వామి కృపతో గ్రామాలు సస్యశ్యామలంగా మారాలి, ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలి" అంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమం ముగింపులో హనుమాన్ ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలని కోరుతూ మంగళహారతులు నిర్వహించారు.



## ఈనెల 27 నుండి సెన్సెస్ శిక్షణా తరగతులు.

**ముప్కాల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:**
ఈ నెల 27,28,29 తేదీలలో మూడు రోజుల పాటు ముప్కాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెన్సెస్-2027' లో భాగంగా ఎన్యుమరేటర్స్, సూపర్ వైజర్ లకు చార్జ్ ఆఫీసర్ తహసిల్దార్ఆధ్వర్యంలో జన గణనకి సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తహసీల్దార్ ముంతాజ్బోద్దీన్ శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు సూపర్వైజర్లు ఎంయూమినేటర్లు ప్రతిరోజు 9 గంటల కు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఈ శిక్షణ కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అందరూ సకాలంలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా తాసిల్దార్ తెలిపారు

## చిక్కడపల్లిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**రుద్రూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రతి నెలలో ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మచ్కురి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐహెచ్ పి డా. దీక్ష, సర్పంచ్ మచ్కురి రమేష్, ఆశ వర్కర్ పద్మ, అశోక్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండలంలో ప్యాడి సెంటర్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 24**
ఇందల్వాయి మండల కేంద్రంలో నీ చంద్రాయన్ పల్లి గన్నారం ప్యాడి సెంటర్లను జిల్లా కలెక్టర్ అకస్మకంగా తనకి నిర్వహించారు ఈ సందర్భంగా సెంటర్లలో నిర్వహణ రికార్డుల సక్రమంగా నిర్వహించవలసిందిగా అధికారులకు సూచించారు. సెంటర్లలో రైతులకు తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్యాడిసేకరణ కోసం లారీలను సీరియల్ నంబర్లు గా ప్రకారం సమయానికి పంపవలసిందిగా సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు. గ్రామ సర్పంచ్ రఘు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు



# మాందాపూర్ ఆరో వార్డుకు తాగునీటి ఊరట

### సర్పంచ్ హరీష్ యాదవ్ వార్డు సభ్యురాలు అంకన్న గారి రేఖ చొరవతో మోటర్ ఏర్పాటు



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25**

బీబీపేట మండలంలోని మాందాపూర్ గ్రామంలో గల ఆరో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యకు గ్రామపంచాయతీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించారు. గ్రామంలో కొంతకాలంగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి కొరత మరింత పెరగడంతో వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ హరీష్ యాదవ్, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, వార్డు మెంబర్ అంకన్న గారి రేఖ ఆధ్వర్యంలో వెంటనే చర్యలు తీసుకుని మోటర్ దించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో వార్డు ప్రజలకు తిరిగి నీరు అందుబాటులోకి వచ్చింది. సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించిన ప్రజాప్రతినిధులపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమయంలో స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని వార్డు ప్రజలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి చర్యలు కొనసాగాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్ యాదవ్, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, వివిధ వార్డు సభ్యులు, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఎం.హెచ్.బి కార్మికురాలికి మెరుగైన వైద్యం అందించాలి

### – ఉస్మానియా ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 25. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డిలోని పి.ఎం.హెచ్.బి కేంద్రంలో శనివారం మధ్యాహ్నం కందిపప్పు వండుతుండగా దాల్ కుక్కర్ ప్రమాదవశాత్తు పేలి కల్పన అనే కార్మికురాలు కాలిన గాయాలకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తక్షణమే స్పందించారు. విషయం తెలుసుకున్న వెంటనే కలెక్టర్ కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రమాదంలో గాయపడిన కల్పనకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. ఆమెను వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, నిపుణులైన వైద్యులతో చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి" అని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ప్రభుత్వ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, వంట గదుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# అప్పుల ఉరితాడులో మరో రైతు బలి

### గర్గుల్ గ్రామంలో విషాదం
### వ్యవసాయం కోసం చేసిన అప్పులు భారమై ప్రాణాలు కోల్పోయిన భాస్కర్ రాజు
### భార్య, ఇద్దరు చిన్నారులను అనాథలుగా విడిచిపెట్టి కన్నుమూసిన కుటుంబ పోషకుడు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో అప్పుల ఉరితాడులో మరో రైతు బలైన విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రాజు వ్యవసాయాన్ని మెరుగుపరచాలనే ఆశతో తన పంట పొలాల్లో పలుమార్లు బోర్లు వేయించగా, వాటి కోసం తీసుకున్న అప్పులు క్రమంగా లక్షల్లోకి చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వరుసగా పంటలు ఆశించిన దిగుబడి ఇవ్వకపోవడం, వ్యవసాయ ఖర్చులు పెరగడం, ఆదాయం లేక అప్పులు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో భాస్కర్ రాజు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురయ్యారు. రోజురోజుకు అప్పుదారుల ఒత్తిడి పెరుగుతుండటంతో కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన చెందిన ఆయన, చివరకు మనోవేదనతో బలవన్మరణానికి పాల్పడినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపించగా గ్రామమంతా శోకసంద్రంగా మారింది. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి ఎస్సై రంజిత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ రాజుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం, పెరుగుతున్న అప్పులు, బోర్ల ఖర్చులు మరో కుటుంబాన్ని రోడ్డున పడేసిన ఈ ఘటన రైతుల దయనీయ పరిస్థితిని మరోసారి బహిర్గతం చేసింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి



## గూడెం గ్రామంలో బోరు మోటర్ బిగింపు



**కామారెడ్డి రూరల్ 25 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలుగో వార్డుకు బోరు మోటర్ ఏర్పాటుగ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు -- సర్పంచ్ యాదగిరి గౌడ్ గూడెం గ్రామం ఎండాకాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యగా గూడెం గ్రామంలోని నాలుగో వార్డులో నూతన బోరు మోటర్ ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ తెలిపారు. వార్డు ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించి బోరు మోటర్ ఏర్పాటు చేయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, వార్డు ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జొన్నల కోనోగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకు వినతి...

**నాగిరెడ్డిపేట,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలో జొన్నల కోనోగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు వరితో పాటు జొన్న పంటను అధికంగా సాగు చేయడంతో పండిన జొన్న పంటను కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే స్పందించి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలో జొన్నల కోనోగోలు కేంద్రం ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, సయ్యద్ ఆరిఫ్ ఉన్నారు.

## స్కూటీని ఎత్తుకెళ్లిన దుండగులు

**మాచారెడ్డి ఏప్రిల్ 25.(ప్రజా జ్యోతి)**

మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు ఇందూరి ఎల్లగౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే 24-04-2026 న రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో బాధితుడు తన స్కూటీ నంబర్ టీజీ 17 ఏ 1786 గలదానిని తన పొలం వద్ద ఉన్న షెడ్డులో ఉంచి ఉదయం వెళ్లి చూసేసరికి తన షెడ్ తాళం పగలగొట్టి స్కూటీని ఎత్తుకెళ్లినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్కూటీ విలువ సుమారు రూ.70,000/-గా తెలిపినారు.

ఈ ఫిర్యాదు ఆధారంగా మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై అనిల్ కుమార్ తెలపడం జరిగింది.

# గర్గుల్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధల నడుమ నలుపయోగ బ్రహ్మరథ ఉత్సవాలకు శ్రీకారం

**మొదటి రోజు స్వామివారి హోమం వైభవంగా నిర్వహణ**
**భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం**



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో నలుపయోగ బ్రహ్మరథ ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు స్వామివారి హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ హోమ కార్యక్రమాన్ని ప్రధానార్చకులు విశ్వజ్ఞ వంగాల దేవి ప్రసాద్ ఆచార్యులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణలు, హోమాహుతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భజన మండలి సభ్యులు భక్తి గీతాలతో కార్యక్రమానికి మరింత భక్తిరసాన్ని జోడించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నలుపయోగ బ్రహ్మరథ ఉత్సవాలను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, భజనలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
గర్గుల్ గ్రామంలో ఈ బ్రహ్మరథ ఉత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, ఆలయం భక్తజన సందోహంతో కళకళలాడింది.

## ఎమ్మెల్యేను కలిసిన పాలకవర్గం



**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని కన్నాపూర్ తండా సర్పంచ్ మంగి గోవింద నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డ్ మెంబర్స్ శ్రీను, శంకర్, సరోజ, గ్రామపంచాయతీ డెవలప్మెంట్ నిధుల కోసం కలవడం జరిగింది.వారం రోజుల క్రితం గ్రామపంచాయతీ త్రాగునీటి కోసం రెండు బోరు మోటర్లను ఇవ్వడం జరిగింది. జగదాంబ సేవలాల్ టెంపుల్ ప్రహరీ గోడ కోసం నిధులు కూడా త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కన్నాపూర్ తాండ పాలకవర్గం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# మలేరియా రహిత సమాజానికి అందరూ కృషి చేయాలి

**-పరిసరాల పరిశుభ్రతతోనేమలేరియా నిర్మూలన**
**-అవగాహనతోనే మలేరియా నివారణ**
**-ప్రతి ఒక్కరికీ మలేరియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి**
**-ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ,అవగాహన సదస్సు**
**-డాక్టర్ ఆస్మా అఫ్సిన్. సూచన**




**సదాశివనగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**

పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చని సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆస్మా అఫ్సిన్. పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై నిర్వహించిన అవగాహన సదస్సులో
మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమల కాటు ద్వారా సంక్రమించే ప్రాణంతకమైన పరాన్నజీవి వ్యాధి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో అవగాహన ర్యాలీలు ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుందని తెలిపారు.ఇది కాలేయం మరియు ఎర్ర రక్త కణాలను నాశనం చేస్తుందని అన్నారు.దీని ప్రధాన లక్షణాలు తీవ్రమైన చలి,జ్వరం,తలనొప్పి, వాంతులు మరియు అలసట ఉంటుందని తెలిపారు.దోమల నివారణ మరియు సకాలంలో చికిత్స ద్వారా దీనిని నివారించవచ్చు అన్నారు. మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ పూర్తిగా మన చేతుల్లోనే ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే అనేక ప్రాణాపాయ రోగాల నుంచి రక్షించుకోవచ్చు అని తెలిపారు. దోమ కాటు నుంచి రక్షణ,దోమల నియంత్రణ ద్వారా మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా, మెదడు వాపు వంటి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. దోమల నివారణకు నిలువ నీటిని తొలగించడం అత్యంత ముఖ్యమని సూచించారు.ఇంటి వద్ద నీటి తొట్టెలను ప్రతి శుక్రవారం శుభ్రం చేసి పూర్తిగా ఎండబెట్టిన తర్వాత మాత్రమే వినియోగించాలని సూచించారు. అలాగే వీధుల్లో ఉన్న కొబ్బరి చెక్కలు,ఖాళీ సీసాలు,పాడైన టైర్లు వంటి వాటిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తక్షణ చికిత్స ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీకి సన్మానం



**సదాశివనగర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**

డిప్యూటేషన్ పై వెళ్తున్న అడ్లూర్ ఎల్లారెడ్డి పంచాయతీ సెక్రెటరీ హనుమండ్ల రాజు. ను మాజీ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామాన్ని అభివృద్ధి పథంగా తీసుకెళ్లారని ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ అనిత నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో ఆమె ను ఘనంగా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నర్సింలు, మాజీ సర్పంచ్ జానకి జనార్దన్, మాజీ వార్డు సభ్యులు అశోక్, సాయిలు, ఎలాగారి రాజయ్య, రాంశెట్టి నర్సింలు, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి (అబ్బు రెడ్డి ), గంగసాని అనూష సాగర్ రెడ్డి, ముదాం స్వప్న సత్యం, సరస్వతి గంగా గౌడ్,యూనిస్, రోజా శ్రీధర్, గ్రామస్థులు శేఖల్లీ బాలరాజ్, చెట్కూరి రాజేశ్వర్, సాధాక్ అలీ, కారోబార్ భూపతి, బాలమల్లు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతూన ఇసుక రవాణా



**బిచ్కుంద ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి )**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం సిర్పూర్ గ్రామ శివారులోని మంజీర నది నుండి అలాటి అనుమతి లేకుండా జోరుగా సాగుతూన ఇసుక రవాణా నుంచి రాత్రి అయ్యిందంటే చాలు జోరుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది.. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు కట్టుదిద్దమైన చర్యలు చేపట్టినప్పటికీ ఇసుకాసురులు అక్రమ ఇసుకను రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు.శుక్రవారం ఉదయం సిర్పూర్ గ్రామశీ నుంచి మద్నూర్ కు మితిమీరిన వేగంతో ఇసుక ట్రాక్టర్లు దూసుకు వస్తున్నాయి. ఇసుక ట్రాక్టర్ల వేగాన్ని చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరి ఒక సగటు మానవుడు ఇల్లు కట్టుకోవాలంటే దొరకని ఇసుక, ఇలా రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తూ అధిక రేట్లకు ఇసుకను అమ్ముకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల లోపం వల్లే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి.

## నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

**సదాశివనగర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**

ఇచ్చిన మాట మేరకు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి బోరు తవ్వకం పనులు చేపట్టిన సర్పంచ్ నర్సింలు.సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో 1వ వార్డులో శనివారం ఇచ్చిన మాట మేరకు సర్పంచ్ నర్సింలు. బోరు తవ్వకం పనులు చేపట్టారు. నీటి సమస్య మార్గానికి బోరు తవ్వకం చేపట్టగా నీరు సమృద్ధిగా వచ్చినట్లు తెలిపారు. కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 26న అమ్మ వారి ఉత్సవాలు



ప్రజా జ్యోతి, బాల్కొండ :

నిమిషాంబ దేవి చరిత్ర బాల్కొండ లో కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయం - భారత దేశంలో 4వ ఆలయంగా ప్రసిద్ధి.

నిజామాబాద్ జిల్లా లోని బాల్కొండ ఒక నాటి అల్ల కొండ
లోని శ్రీ నిమిషంబ అమ్మ అదృష్ట సంఖ్య "మూడు" ఇక్కడి అమ్మ వారిని దర్శనం చేసుకుంటే అడగకుండానే మూడు కోరికలు తీరుస్తూ ఉందని భక్తులు విశ్వసిస్తుంటారు. భక్తులు ఐదు శుక్రవారాల పాటు భక్తి తో సేవిస్తే దుష్ట శక్తులను దూరం చేస్తుంది. సంతానం లేని వారికి సంతానం, పెళ్లి కాని వారికి పెళ్లి ఉద్యోగం నాగ దోషం గల వారికి అమ్మ వారు అభయ హస్తంతో దీవెనలుఇస్తుంది. అమావాస్య ,పౌర్ణమి రోజుల్లో అమ్మవారి మెడలో వేసిన నిమ్మకాయను తీసుకువెళ్లి పూజాగదిలో ఉంచుకుంటే ఇంట్లో సర్వశుభాలూ జరుగుతాయని నమ్ముతారు. ఈ పై నాలుగు ఆలయాల్లో పూర్వపు నుండే పంచంలోహ విగ్రహాలు ఉండటం విశేషం. మిగతా (19) ఆలయాల్లో ఇటీవల కొన్న విగ్రహాలే.
శ్రీ నిమిషామ్బదేవి శతకం

"ఉప్పు లేని కూర చప్పగా రుచికాదు...చెప్పు లేని నడక మెప్పు గాదు...తప్పు జేయ మనిషి ముప్పుపొందు...నిజము
నిశ్చయంబుగాను నిముషదేవి"
మూడు కోర్కెలు తీర్చే ములపు టమ్మ. ఆలయ దర్శనం పునర్జన్మ నవిద్యతే అనే ఆర్యోక్తి.

బాల్కొండ లోని ఆలయ స్థల పురాణం
బాల్కొండ లో 524 సంవత్సర కాల క్రితం కొలువై ఉన్న అతి పురాతన మైన అల్లకొండ,వల్ల కొండ ఏ బాల్కొండ దేశంలోని 4వ ఆలయంగా ప్రసిద్ధి, భారతదేశంలో మధ్యప్రదేశ్ బిలాస్పూర్ సమీపంలోని నిమిషారణ్యం పర్వతాలపై మొట్ట మొదటి ఆలయం ఉంది. 2వ ఆలయం కర్ణాటక రాష్ట్రంలోని గంజాం పట్టణశీ ఉన్న కావేరి నది ప్రక్కన ఉంది. 3వ ఆలయం తుంగభద్ర నది సమీపంలోని కర్నూలు పట్టణంలో చిత్తారి వీధిలో ఉండగా ఇక 4వ ఆలయం తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా గోదావరి నది (గౌతమి నది) అత్యంత సమీపంలో నఖాష్ గల్లీ బాల్కొండలో ఉంది. పూర్వం రాజరిక వ్యవస్థ భాగంగ రాజస్థాన్ లోని ఝూను,ఝూను ప్రాంతం నుండి శ్రీ సోమ క్షత్రీయులైన 20 మంది కుటుంబాల్లో 10 మంది కుటుంబా లు శ్రీ. చౌదరి లింబన్న నేతృత్వం లో అల్లకొండ సామ్రాజ్యనికి 1059 లో అల్లయ్య, కొండయ్య సామంత రాజుల వద్ద యుద్ధాలు చేయ డానికి సైనికులు గా చేరడమే కాకుండ క్షత్రియుడుగా ఆనాటి అల్లకొండ సామ్రాజ్యన్ని కంటికి రెప్పలుగా కాపాడుతూ ఉండేవా రట,రాజస్థాన్ నుండి అల్లా కొండ కు వచ్చిన 20 కుటుంబాల్లో మరో 10 మంది కుటుంబాల వారు "ఆరమూరు" (నేటి ఆర్మూర్ )కు తరలి పోయి పోర్వము శ్రీ సోమక్షత్రియులు సూర్య వంశ క్షత్రీయులుగా మారిపోయింది ఆనాటి "ఆరమూరు" (నేటి ఆర్మూర్)లో "పట్- కారి" అంటే "మిత్తి" లు అనగా అణ పైసలతో నూరు పైసల్ వడ్డీ వ్యాపారం చేయడంతో నేటి ఆర్మూర్ లో మన సోమక్షత్రియుల్ని "పట్ కారి" తో పిలుస్తు కాల క్రమేణా నేడు "ఖత్రీ" లుగా పిలుస్తు న్నారు. వీళ్ళు మన వంశం వారే కావడం విశేషం. వీల్ల కులదైవం మరియు మన కుల దైవం ఒకేలా ఉండటం తో పాటు వీళ్ళ పెళ్లి సంప్ర సాంప్రదాయాలు కూడా మన సోమ క్షత్రియుల ఆచార వ్యవహారాలనే కొనసాగించడం విశేషం,శ్రీ సోమక్షత్రియ నకాష్ కుల గురువైన కీ,శే,పెద్ద గోవిందయ్య ఆధ్వర్యంలో పూర్వ కరీంనగర్ జిల్లా మెట్టుపల్లి తాలూక సంస్థన్ బండలింగా పూర్ లో తెది 19-12-1502 నుండి నిత్య నైవేద్య పూజలు అందుకుంది. ఆ తర్వాత కీ,శే శంకరం పంతులు కీ,శే, రామయ్య, ప్రతి సంవత్సరశీ
దసరా నవ రాత్రుల్లో లక్ష్మి బాయి 108 అరలు గల పూర్వపు "శాహా " పెట్టేతో సహా తేదీ 20-12- 1983 రోజున లక్ష్మి అమ్మవారి విగ్రహంతో పాటు నగలతో సహా బాల్కొండ లోని ప్రముఖ సిద్ధాంతి శ్రీ శ్రీ శ్రీ మారుతీ జోషి ఇంట్లో నిర్వహించారు. బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి విగ్రహానికి నాగపూర్ లోని సదర్ లో నివసిస్తున్న బబ్లు లింబన్న చంద్రహారం చేయించి తేదీ 08-04-1959 బహుకరించడం విశేషం. ఇప్పటికీ చెక్కు చెదర కుండా అమ్మవారి మెడలో ఉంది. బాల్కొండకు చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు (బి.లింబగిరి) 1999 నాగ్పూర్ లోని మిలటరీ శిక్షణలో ఉండగ నాగ్పూర్ లాగా బాల్కొండ లో కూడా ఆలయం నిర్మాణం చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన నర్సింగ్ రావులో "బీజం" మొదలు కావటం విశేషం. బాల్కొండలో ప్రతిష్ఠ బడిన విగ్రహము బెంగుళూరు లోని లక్కీపేటలో నివసిస్తున్న రెండు నిమిషాంబ దేవి భక్తులైన ఆంజనేయరాజు విశ్వనాథరాజు వెంకట సుబ్బరాజు కాంతా రాజు తదితరుల రూ 15,000/- ల ఆర్థిక సహాయంతో ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలు 15 12 2003 నుండి 19-12-2003 వరకు నిర్వ హించగా శ్రీశ్రీశ్రీ మారుతి జోషి గణేష్ జోషి అమృత హస్తాలతో 18-12- 2003న దేవి నూతన విగ్రహం ప్రతిష్టాపన చేయడం జరిగింది. ౧ఆలయానికి ఆగ్నేయ మూలలో కోనేరు లాంటి బావి ఉండటం విశేషం బాల్కొండ చుట్టూ తొమ్మిది గంటలకు కుడుకలు ఉంది అందులో మొదటిగా పెద్దమ్మ గుట్ట (అమ్మవారి ఆలయం ఆనుకొనే నల్లరాతి గుట్ట)ఖిల్లా గుట్ట పకీర్ గుట్ట పులిగుట్ట ముక్కిడిగుట్ట గోధుపెల్లిగుట్ట నెమలిగుట్ట ఈ ఆలయానికి తూర్పు దిశలో చేంబుగా వెలిసిన లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి భీంగల్ 65 కిలోమీటర్ల దూరంలో తూర్పు వైపు ఉన్న ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దక్షిణం వైపు 96 కిలోమీటర్ దూరంలో శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభు లింగమయ్య క్షేత్రం పడమటి వైపు నలిపేడు కిలోమీటర్ల దూరంలో వేద వ్యాసుడు ఇసుకతో ప్రాణప్రస్థ చేసిన జ్ఞాన సరస్వతి దేవి ఆలయం బాసర ఆలయానికి ఉత్తర వైపు ఉత్తర భాగంలో శ్రీ సీతారాముల వారు 14 సంవ త్సరాలు వనవాసం చేస్తూ కుస్తా పురం గ్రామానికి చేరుకోవడం జరిగింది ఇక్కడే శ్రీ రాములవారు ఇసుకతో చేసిన శివలింగం ఉంది సాలిగ్రామ కూడలి సోను గ్రామానికి గోదావరి నదిలో స్వర్ణా నది నీరు దక్షిణపై ప్రవహిస్తూ ఉత్తర బాగా నుండి సరే నిమిషాంబ దేవికి అభిముఖంగా ప్రవహిస్తూ ప్రతి తూర్పు వైపు నీరు ప్రవహిస్తూ ఉంది 1008 సత్యానంద తీర్పుల వారిచే ప్రసిద్ధించిన ఆంజనేయస్వామి ఆలయం స్టోన్ గ్రామం గోదారి నదిన ఉంది ఈ సోను గ్రామంలో ఒకప్పుడు వేలాదిమంది బ్రాహ్మణులు గోదావరి నది తీరంలో వేద పారాయణం చేసే వారిని తెలుస్తుంది ప్రతి రోజు ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు నిర్వహిస్తున్నామని,ప్రతి శుక్రవారం,పౌర్ణమి,మరియు అమావాస్య,రోజుల్లో భక్తుల రద్దీ ఉంటుందని ఆలయ పూజారి బి.కృష్ణ రావు తెలియ జేశారు.
శ్రీ సీత రామ లక్ష్మినులు 14 ఏళ్లుగా వన వాసం చేస్తూ "కుస్తాపూర్ లో ఇసుకతో శివలింగాన్ని" ప్రతి ష్టించారు ఈ గ్రామం బాల్కొండకు నాగేపూర్ నుండి గోదావరి నదిలో ముంపు గ్రామం 6 కి. మీ, దూరంలో ఉంది. ఈ ప్రాంతశీ వేద భూను - కర్మ భూమి గ పేరూ పొందింది.




శ్రీ నిమిషంభ దేవి పేరున ఒక్క రూపాయి బ్యాంక్ బ్యాలన్స్ లేకుండానే వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులచే ఈ ఆలయం నిర్వహించ బడుతుంది.

ప్రభుత్వ ఆధీనంలో ఆలయం
బాల్కొండ లో ఉన్న రెండు నిమిషాంబ దేవి ఆల య యానికి రూప దూప దీప నైవేద్యం పథకం కింద అక్టోబర్ 2018 నుండి తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉంది.

ప్రతి నెల మొదటి శుక్రవారం అన్నదానం
2015 వరకు దేశంలోని శ్రీ నిమిషంభ దేవి ఆలయాల్లో ఎక్కడా లేని అన్నదానం కార్యక్రమం బాల్కొండ ఆలయంలో 03-04-2015 శుక్రవారం కీ,శే,బి.లింబగిరి,
గంగారాం,లక్ష్మీ నారాయణ కుటుంబాల తరపున ఆలయ ప్రాధాన ప్రధాన అనుసంధాన కర్త బి.ఆర్.నర్సింగ్ రావు ఆధ్వర్యం లో ప్రారంభిచడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమం ఇప్పటికి ప్రతినెలా మొదటి శుక్రవారం విజయ వంతంగా భక్తులచేత నడుస్తుంది. ద్వాజ స్థంభం నిర్మాణం జగిత్యాల కు చెందిన
బి.పవన్ కుటుంబం మరియు బాల్కొండలకు చెందిన శ్రీ సోమ క్షత్రియ నకాష్,మహిళ మండలి వారిచే నిర్మాణం జరిగింది
సింహ వాహనం లయంలో సింహ వాహనాల్ని
బి గంగాధర్ చౌదరి డిఆర్ నర్సింగ్ రావు కుటుంబాల ద్వారా సింహ వాహనాన్ని బహుకరించడం జరిగింది.
భోజనశాల విమానం నిర్మాణం
2019 నుండి 2021 వరకు ఆలయం ముందు భాగంలో వివిధ గ్రామాల నుండి భక్తులు ఇచ్చిన డబ్బులతో అన్నదాన చెడును షెడ్యూల్ నిర్మించడం జరిగింది. ఉచిత కరెంటు బిల్లు
ఆలయానికి 2005 నుండి ఇప్పటివరకు ప్రతి నెల కరెంటు బిల్లును నిజాంబాద్ లోని కూడగలికి చెందిన గోలకొండ లక్ష్మణ్ పూలకొండ లక్ష్మణ్ కుటుంబం వారికి నడుస్తూ ఉంది స్లీపర్ నెల జీతం 2005 నుండి ఇప్పటివరకు ప్రతి నెల ఆలయంలో ఉంచడానికి పేపర్ జీతం జీతాన్ని బి చంద్రశేఖర్ ఆర్ టి సి నిజామాబాద్ వారు ఇస్తున్నారు. ఆలయం వెనుక కళ్యాణ మండపం
ఆలయం వెనుక కళ్యాణ మండపం నిర్మాణానికి భక్తులచే పునాది తీయించడం జరిగింది ఇట్టు భూమి గ్రామపంచాయతీ నిర్మాణ ప్రకారం తేదీ 7 6 2003 100' ఇ 35' ఈ భూమి ఆలయానికి చెందినది.
నిమిషాంబ దేవి శతకం నిమిషాంబ దేవి శతకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసిన ఆస్థాన అద్వాన్సులు విధ్వాన్సులు హోస్కెళ్ల విభీషణ శాస్త్రి కుమారుడు ఆకెళ్ళ దర్శకండ శాస్త్రి గారు ఆలయాన్ని 9-2-2005 సందర్శించి ఇన్ని నిమిషాంబ శతకాన్ని స్వయంగా వ్రాసి బుక్కులను ఇవ్వడం జరిగింది.
ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి పర్యటన
బాల్కొండ లోని రెండు నిమిషాంబ దేవి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధిపతి డాక్టర్ రామనాథం గారు 24 7 2023 రోజున సందర్శించి ఆలయ ప్రాముఖ్యతను వివరించారు.

౧నిముషా పేరు యొక్క అర్థం:



నిమిష అంటే "క్షణ కాలము లేదా "కనురెప్ప పాటు సమయం". అంబ అంటే "తల్లి" లేదా "దేవి". అంటే, "క్షణ కాలం లో ప్రత్యక్షమై వరములు ప్రసాదించే తల్లి" అని దీని అర్థం.

విశ్వాసం మరియు ఆరాధన
త్వరిత ఫలదాయిని: నిమిషాంబ దేవి ప్రధాన లక్షణం త్వరగా ప్రసన్నమవ్వడం. ఎలాంటి ఆపదలోనైనా భక్తితో ప్రార్థించినా, ఆమె తక్షణం సహాయపడు తుందని దృఢ విశ్వాసం సమస్యల నివారణకు ఆరాధించే దేవి: ప్రత్యేకంగా ఈ క్రింది కోరికలు కోసం ఆరాధి స్తారు: వివాహంలో ఆటంకాలు తొలగించడం. సంతాన ప్రాప్తి కోసం. కుటుంబ శాంతి మరియు సమృద్ధి. వివిధ ఆరోగ్య మరియు జీవిత సమస్యల నుండి విముక్తి. విద్యా మరియు ఉద్యోగ విజయం.
పూజా విధానాలు:
మంగళవారం మరియు శుక్రవారం ప్రత్యేకంగా శు భదాయకమైన రోజులు. సాధారణంగా పసుపు, కుంకుమ, అరటి పండ్లు, కొబ్బరి కాయ మరియు ప్రత్యేక పుష్పాలు అర్పిస్తారు. భక్తులు కోరికను ద్వజ స్తంభం దగ్గర కోరుకొని 16 ప్రదక్షిణలు చేయాలి. ఫలితం సిద్ధించిన తర్వాత తిరిగి వచ్చి 108 ప్రదక్షిణలు చేసి దేవికి నైవేద్యం, ఒడి బియ్యం సమర్పించడం ఇక్కడ సామాన్య సంప్రదాయం.
సారాంశం:
నిమిషాంబ దేవి చరిత్ర అంటే క్షణకారుణ్యం, త్వరిత ప్రత్యక్షత మరియు భక్తుల పట్ల శాశ్వత వాగ్దానం కథ. ఆమె కరుణ కటాక్షము సులభంగా ప్రాప్య మయ్యే, కరుణార్ద్ర హృదయ స్వరూపం. లక్షలాది భక్తులకు ఆశ మరియు ఓదార్పు ను ఇచ్చే దేవత గా ప్రసిద్ధి చెందింది. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి.
ఉత్తర సింహ ద్వారం
ఆలయంలో ఉత్తర / దక్షిణ సింహ ద్వారం చేయించడానికి ముందుకు వెళ్తున్నామని ఈ మంచి కార్యక్రం లో శ్రీ నిమిషంభ దేవి భక్తులు ఎవరైనా ఉంటె ఆలయ సేవకు లుగా "ఒక టీం" గ ఏర్పడి నిధులు జమ చేసుకొని మీ వద్దనే ఉంచుకొని ఖర్చుల్లో భాగస్వా ములు కావాలని ఆలయ సేవకు లైన బి.ఆర్.నర్సింగ్ రావు,బి. గంగాధర్(చౌదరి), బి.సత్యనారాయణ, బి, చిన్న గంగాధర్,బి. గోపి, జనార్దన్ (వెంకమ్మ ) బి.వరుణ్,బి. శ్రవణ్, బి. లింబేష్,బి.నరేష్,బి.కమల్, బి.మనోజ్, మరియు బి.నితిన్,
సంయు క్తంగా విజ్ఞప్తి చేసారు.

కనపడటం లేదు
నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళు ళ్ళ నిండా చీర, జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని, నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల వెంట్రు కలు విరబూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రా లను ధరించి ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం లేదని తేల్చి చెప్పారు.